మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 3.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 178 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

సూర్యోదయం: 6-31, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: విదియ పగలు 1-09 వరకు. నక్షత్రం: మూల సాయంత్రం 4-41 వరకు. వర్జ్యం: పగలు 3-01 నుంచి సాయంత్రం 4-42 వరకు. రాహుకాలం: పగలు 2-52 నుంచి సాయంత్రం 4-16 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-45 నుంచి ఉదయం 9-30 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-48 నుంచి రాత్రి 11-40 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

పరిశ్రమలు వెనుకడుగు

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒప్పందాలకే పరిమితం

బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసిన వివాదాలు

ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్న కంపెనీలు › 8





పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# మాఫీ ఎవరికైంది?

## రుణమాఫీ పూర్తయ్యిందన్న ప్రభుత్వ ప్రకటనపై రైతుల ఆక్రోశం

- బ్యాంకులకు పరుగు.. తమ సంగతేందని ప్రశ్న
- నాల్గో జాబితాలోనూ లేకపోవడంపై అసహనం
- పలుచోట్ల వ్యవసాయ అధికారుల నిలదీత
- 2 లక్షలపైన రుణం ఉన్నవారిలో అయోమయం
- మాఫీ ధోకాపై రైతుల రాస్తారోకోలు, ధర్నాలు




నిన్నటిదాకా రైతుల రుణాలను మాఫీ చేస్తామన్న ప్రభుత్వం.. చివరిపాట కూడా పాడేసింది! 'రుణమాఫీ పూర్తయ్యింది. వందశాతం అమలు చేసేశాం' అన్న సీఎం ప్రకటనతో అవాక్కవడం రైతుల వంతయ్యింది. కనీసం నాల్గో జాబితాలోనైనా తమ పేరు వస్తుందనుకుని ఆశగా ఎదురుచూసిన రైతులు చివరకు హతాశులయ్యారు.

సోమవారం రాష్ట్రంలో పలుచోట్ల రైతులు రోడ్డెక్కారు. సర్కారు ధోకాపై కన్నెర్ర చేశారు. 'రుణమాఫీ ఎవరికైంది? మా సంగతేంది?' అంటూ ఎక్కడికక్కడ అధికారులను నిలదీశారు. ఇక 2 లక్షలపైన రుణం ఉన్న రైతుల పరిస్థితి మరీ దారుణం. సర్దిచెప్పే వారు లేరు. సమాధానం చెప్పేవారూ లేరు. › 2



### దళిత రైతుకు సర్కారు దగా

సర్కారు ఉద్యోగిగా చూపిన అధికారులు

ఫలితంగా మాఫీ కాని 1.92 లక్షల రుణం

కలెక్టర్ ఆదేశాలిచ్చినా అమలు కాని వైనం › 2

మాఫీ చేస్తారా? ఉద్యోగం ఇస్తారా? తేల్చాలన్న రైతు

### వంద శాతం మాఫీ చేశాం

మంత్రి తుమ్మల › 2

### మరో రైతు ఆత్మహత్య

అప్పుల భారంతో బలవన్మరణం › 2

### నా రుణం మాఫీ కాలేదేం?

#### వ్యవసాయ అధికారిని నిలదీసిన కాంగ్రెస్ నాయకుడు

'రైతులమందరం దరఖాస్తు చేసుకున్నం. రెండు నెలలక్రితమే ఇంట్లో అందరి ఆధార్ కార్డులు ఇచ్చినం. అయినా రుణమాఫీ కాలేదు. అట్లాంటప్పుడు అప్లికేషన్లు ఎందుకిచ్చినం? అంత సక్కగ ఉంటే గిట్లెందుకైతది' అంటూ నర్సింహులపేట రైతువేదికలో ఏవో వినయ్ కుమార్‌ను సోమవారం నిలదీశారు మహబూబాబాద్ జిల్లా పెద్దనాగారం స్టేజీ గ్రామ కాంగ్రెస్ నాయకుడు బొబ్బ అశోక్‌రెడ్డి. దంతాలపల్లి మండలంలోని ఏపీజీవీబీ శాఖలో తన పేరిట లక్షా 70వేల పంట రుణం ఉన్నదని, రేషన్‌కార్డులో పేరు లేదనడంతో రెండు నెలలక్రితం దరఖాస్తు కూడా ఇచ్చానని తెలిపారు. అయినా ప్రభుత్వం చెప్తున్నట్టు తనకు రుణమాఫీ జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తనతోపాటు దరఖాస్తు చేసుకున్న 300 మంది రైతులకూ మాఫీ కాలేదని వాపోయారు. **- నర్సింహులపేట**

- ఆత్మీయ సత్కారం




సుదీర్ఘకాలం బీఆర్ఎస్ లో వివిధ బాధ్యతలు నిర్వర్తించిన శ్రీనివాసరెడ్డి దంపతులను సోమవారం తెలంగాణభవన్‌లో సత్కరిస్తున్న మాజీ మంత్రులు హరీశ్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శాసన మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, చింతా ప్రభాకర్, పార్టీ నేతలు వినోద్‌కుమార్, దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వాసుదేవరెడ్డి

## ఏడాది పాలన.. ఎడతెగని వేదన

పూటకో మాట.. రేవంత్‌కు పరిపాటే

#### ఫిరాయింపులు, దబాయింపులు, బుకాయింపులే అన్నీ: హరీశ్

- ప్రజాపాలన అని కంచెల పాలన తెచ్చిండు
- ప్రతిపక్షంలో ఒక మాట, ఇప్పుడొక మాట
- మోసం చేయడమే ఈ ముఖ్యమంత్రి నైజం
- ఎగవేసుడే రేవంత్‌రెడ్డి పాలనా విధానం
- సర్కార్ తప్పులను ప్రశ్నించినా.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా కేసులే!
- లగచర్లను రణరంగంగా మార్చింది సర్కారే
- అర్ధరాత్రివేళ ఆడబిడ్డలపై దాష్టీకాలు: హరీశ్

హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): ఒకే విషయంపై రాత్రి ఓ మాట.. తెల్లారి మరోమాట మాట్లాడటంలో సీఎం రేవంత్ రెడ్డి తనకు తానే సాటి అని, ఈ సబ్జెక్ట్‌లో ఆయనకు పీహెచ్‌డీ ఇవ్వొచ్చని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎడతెగని వంచనకు గురయ్యారని, ప్రజాపాలన అని చెప్పి గద్దెనెక్కి ప్రజల హక్కులను హరిస్తున్నారని, నిర్బంధాలు, అణచివేతలు, కంచెలు, ఆంక్షలు నిత్యకృత్యమయ్యాయని, చిన్నారులు, మహిళలు, గర్భిణులపై దాష్టీకాలు పెరిగిపోయని నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట.. ఇప్పుడో మాట మాట్లాడుతూ డబుల్ స్టాండర్డ్ లీడర్‌గా › 5వ పేజీలో



గురుకుల బాటలో భాగంగా విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు గోదావరిఖని మైనార్టీ పాఠశాలకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందాన్ని అడ్డుకుని, గేటుకు తాళాలు వేసిన గురుకుల సిబ్బంది

## అంతా సక్కగుంటే అడ్డగింతలెందుకు?

- నాడు కిలిమంజారో పర్వతంపైకి.. నేడు పురుగుల అన్నం వద్దని రోడ్లపైకి!
- విద్యార్థుల గోస ఈ సర్కారుకు పట్టదా?
- గురుకులాలు అంత బాగుంటే బీఆర్ఎస్ బృందాలను ఎందుకు అడ్డుకుంటున్నరు?
- తన విద్యాశాఖపై సీఎంకే పట్టింపు లేదు
- పిల్లలకు అన్నంపెట్టలేని దద్దమ్మ ప్రభుత్వం
- సర్కారు సత్తా ఏడాదిలోనే తెలిసిపాయె
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ హయాంలో గురుకుల విద్యార్థులు కిలిమంజారో వంటి పర్వతాలు అధిరోహిస్తే, రేవంత్‌రెడ్డి హయాంలో పురుగుల అన్నం పెట్టొద్దని రోడ్లు ఎక్కుతున్నారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్నట్టు గురుకులాలు అద్భుతంగా ఉంటే బీఆర్ఎస్ నేతలను, బీఆర్ఎస్వీ నాయకులను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ బాల్కసుమన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి సోమవారం ఆయన మీడియా సమావేశం › 3వ పేజీలో



## వర్గీకరణ ఆగదు

- నాడు రాజ్యాంగ రచన ఆగలే.. ఇదీ అంతే
- మాలల్లో మనువాదులు పెరిగిపోయిండ్రు
- లీడర్లూ.. మీ వన్ సైడ్ లవ్ పనిచేయదు
- 30 ఏండ్లుగా నాది నల్ల కండువానే!
- నువ్వు మూడు కండువాలు మార్చినవ్
- ఆ పార్టీలన్నీ వర్గీకరణకు అనుకూలమే
- ఏ పార్టీలో ఉంటావో నువ్వే తేల్చుకో..
- ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ

ఖైరతాబాద్, డిసెంబర్ 2 : వర్గీకరణను అడ్డుకుంటామని, అమలు కానివ్వబోమని మాట్లాడేవాళ్లంతా సైకోలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. మాల సామాజికవర్గంలో మనువాదుల సంఖ్య భారీగా పెరిగిందని, వారే వర్గీకరణను అడ్డుకుంటామంటున్నారని, మనువాదుల వన్ సైడ్ లవ్ వర్గీకరణ విషయంలో పనికి రాదని దుయ్యబట్టారు. ఇటీవల జరిగిన ఓ సభలో వర్గీకరణను అడ్డుకొని తీరుతామని కాంగ్రెస్‌లో ఉన్న మాల సామాజికవర్గ నాయకులు వ్యాఖ్యలు చేశారని, ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సభ సాక్షిగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను తీవ్రంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంబేద్కర్ పక్కన బాబు జగ్జీవన్‌రాం ఫొటో పెట్టడానికి ఇష్టపడని ఆ సామాజికవర్గ నేతలు, సభా వేదికపై ప్రధాన వక్తగా వ్యవహరించిన వ్యక్తి తన తండ్రి ఫొటోను పెద్దగా పెట్టి, › 7వ పేజీలో

మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్

షెడ్యూల్ విడుదల చేసిన ఐఐటీ కాన్పూర్ › 10

ప్రభుత్వ ఉద్యోగి అంత్యక్రియల ఖర్చు 30వేలకు పెంపు › 7

టెట్ పరీక్షలపై 'నెట్' ఎఫెక్ట్

ఒకే షెడ్యూల్లో టెట్, యూజీసీ నెట్ పరీక్షలు

టెట్‌ను వాయిదా వేయాలంటున్న అభ్యర్థులు › 6

## దిగువకు నీళ్లివ్వలేం!

#### చేతులెత్తేసిన ఎస్సారెస్పీ అధికారులు

- ఎల్ఎండీకి ఇస్తే నీటినిల్వ సరిపోదట
- స్టేజీ-1, స్టేజీ-2 కలిపి మొత్తంగా 13.33 లక్షల ఎకరాల ఆయకట్టు
- రిజర్వాయర్‌లో ప్రస్తుతం 100 టీఎంసీలకన్నా తక్కువగా నీటి నిల్వ
- 10 వేలకు బదులు 15 వేల ఎకరాలకు ఒక టీఎంసీ ఇవ్వాలని కొత్త ప్రతిపాదన
- సర్కారుపై ఆయకట్టు రైతుల ఆగ్రహం
- ప్రాజెక్టుల తైబందీ ఖరారుపై నేడు జలసౌధలో రాష్ట్రస్థాయి సమావేశం



హైదరాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా ఈ యాసంగిలో లోయర్ మానేర్ డ్యాం (ఎల్ఎండీ) దిగువ ఆయకట్టుకు సాగునీటిని ఇవ్వలేమని అధికారులు చేతులెత్తేస్తున్నారు. భవిష్యత్తు తాగునీటి అవసరాలు, ఎల్ఎండీ ఎగువన సాగునీటి అవసరాలకు మాత్రమే ప్రస్తుతం నీటి నిల్వలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో దిగువకు ఇవ్వలేమని చెప్తుండటంపై రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీంతో ఎస్సారెస్పీ స్టేజీ 2 ఆయకట్టుకు యాసంగిలో నీళ్లు అందే పరిస్థితి ప్రశ్నార్థకంగానే మారుతున్నది. ఈ నేపథ్యంలో › 3వ పేజీలో

## మన ఎరువులు.. పంజాబ్‌కు!

- తెలంగాణ రైతులను గాలికొదిలేసిన వైనం
- రాష్ట్రానికి వచ్చిన డీఏపీ ర్యాక్‌లు మళ్లింపు
- సకాలంలో ర్యాక్‌లు దించుకోని మార్క్‌ఫెడ్
- సైలెంట్‌గా పంజాబ్‌కు తరలించిన కంపెనీలు
- కంపెనీలకు అండగా కొందరు అధికారులు
- 2 వేల టన్నులు కూడా లేని డీఏపీ నిల్వలు › 7
- అయినా పట్టించుకోని రాష్ట్ర వ్యవసాయశాఖ

## మృత్యుశకటం

- కూరగాయల వ్యాపారులపైకి దూసుకొచ్చిన లారీ
- నలుగురు మృతి.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు
- రంగారెడ్డి జిల్లా ఆలూర్ గేట్ వద్ద ఘోర ప్రమాదం

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి సబిత పరామర్శ

షాబాద్, డిసెంబర్ 2: రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకుని జీవనం సాగించే వారిపైకి లారీ దూసుకువెళ్లడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా పరిధిలోని చేవెళ్ల మండలం ఆలూర్ గేట్ వద్ద చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం ఆలూరు, నాంచేరు అనుబంధ గ్రామం ఇంద్రారెడ్డినగర్‌కు చెందిన 25 మంది ఆలూరు గేట్ సమీపంలోని రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం సాయంత్రం కూరగాయలు అమ్ముతుండగా హైదరాబాద్ నుంచి వికారాబాద్ వైపు వస్తున్న లారీ వేగంగా వారిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆలూరుకు చెందిన నక్కలపల్లి రాములు(40), › 6వ పేజీలో



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ గేట్ వద్ద సోమవారం సాయంత్రం రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకుంటున్న చిరువ్యాపారుల పైకి వేగంగా దూసుకొచ్చిన లారీ

## నిన్న బదిలీ వేటు.. నేడు కీలక పోస్టు



- వివాదాస్పద అధికారికి కీలక బాధ్యతలు
- సుంకిశాల ఘటనలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్‌పై అప్పట్లో ప్రభుత్వం చర్యలు
- 20 రోజుల క్రితం మళ్లీ కీలక పోస్టులోకి
- 4 రోజులు క్రితం ఆయనకే మరో పోస్టు
- తెరవెనుక 'మేఘా' ఒత్తిడే కారణమా?

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/సిటీబ్యూరో, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ): సుంకిశాల ఘటనలో నిర్లక్ష్యం వహించారంటూ అప్పటికప్పుడు ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్‌పై వేటు వేసి ప్రాధాన్యం లేని పోస్టుకు బదిలీ చేసిన ప్రభుత్వం.. 20 రోజుల క్రితం అంటే బదిలీ వేటు వేసిన మూడు నెలలకే కీలకమైన ఆపరేషన్ డైరెక్టర్ బాధ్యతలు అప్పగించింది. 4 రోజుల › 2వ పేజీలో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird (kg) | Dressed with Skin (kg) |
|---|---|---|
| ₹ 84 | 85 | 155 |
| | Retail Live Bird (kg) | Skin Less (kg) |
| | 107 | 177 |

Conditions Apply

Issued in the interest of consumers